పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీవో

రాయికల్, ఏప్రిల్ 10: మండలంలోని అల్లిపూర్, కిష్టంపేట, ఉప్పుమడుగు, అయోధ్య, కుమ్మరిపల్లి, రాయికల్, ఇటిక్యాల, రామాజీపేట, మైతాపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వసతులను పరిశీలించి, ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ ఖయ్యూం, తదితరులున్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- అల్లిపూర్ పాఠశాల ఘటనపై కరీంనగర్ రీజనల్ కోఆర్డినేటర్ గౌతం విచారణ

విచారణ చేస్తున్న అధికారి

రాయికల్, ఏప్రిల్ 10 : గురుకుల పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని గురుకుల పాఠశాలల రీజినల్ కోఆర్డినేటర్ గౌతమ్ సూచించారు. రాయికల్ మండలంలోని అల్లిపురం మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో జరిగిన విద్యార్థుల ఘర్షణ ఘటనలో విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. ఈ నేపథ్యంలో గురుకుల పాఠశాలల కరీంనగర్ ఒరిజినల్ కోఆర్డినేటర్ గౌతమ్ బుధవారం పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని రికార్డులను పరిశీలించి, విద్యార్థుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుకుని, ఘటనపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్సీవో గౌతమ్ మాట్లాడుతూ, గురుకులంలో చదివే విద్యార్థులు స్నేహపూర్వకంగా ఉంటారన్నారు. బాత్రూంకు వెళ్లే సందర్భంలో విద్యార్థుల మధ్య జరిగిన ఘటనలో విద్యార్థి గాయపడినట్లు తెలిసిందని ఆయన పేర్కొన్నారు. గాయపడిన విద్యార్థి పాఠశాలలో ఉపాధ్యాయులకు తెలియజేయకపోవడంతో విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళన చేశారన్నారు. ఉగాది సందర్భంగా సెలవు కావడంతో పాఠశాలలో ఉపాధ్యాయులు దశల వారీగా విధులు నిర్వర్తిస్తానారు. ఈ ఘటనలో విద్యార్థిపై దాడి చేసినట్లు ఆరోపిస్తున్న విద్యార్థికి కౌన్సెలింగ్ ఇచ్చామని, పద్ధతి మార్చుకోకపోతే రానున్న అకడమిక్ సంవత్సరంలో వేరే పాఠశాలకు బదిలీ చేస్తామని ఆయన తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సెలవు రోజుల్లో ఒకరికి అదనంగా మరొక ఉపాధ్యాయుడు, విధులు నిర్వర్తించేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.

పక్కా ప్రణాళికతో తాగునీరు సరఫరా చేయాలి

జగిత్యాల, ఏప్రిల్ 10: ప్రజలకు నీటి కొరత తలెత్తకుండా పక్కా ప్రణాళికతో తాగునీటి సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. బుధవారం ఆమె వేసవిలో తాగునీటి ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సి జాగ్రత్తలపై కలెక్టర్లతో వీసీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకేంద్రాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలన్నారు. వానకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాలని, ఎఫ్‌సీఐ నిర్దేశించిన మేరకు రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఇక్కడ కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అదనపు కలెక్టర్లు దివాకర, పీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All
CHANGE OF NAME
★ I, MANDALA SHIRISHA, R/o. 1-161, Kothapally, Karimnagar, TS, have Changed My Name as MANDALA SHIRISHA REDDY, W/o. Mandala Chakradhar Reddy.
NT-339404
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

నలుగురు గంజాయి విక్రేతల పట్టివేత

పెగడపల్లి, ఏప్రిల్ 10 : పెగడపల్లి మండల కేంద్రంలో బుధవారం నలుగురు గంజాయి విక్రేతలను పట్టుకుని వారి వద్ద నుంచి 400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ జాడి రామకృష్ణ తెలిపారు. మండలంలోని దోమలకుంట గ్రామానికి చెందిన బైర కల్యాణ్, నిర్మల్ జిల్లా పెంబి మండలం రాయదరి గ్రామానికి చెందిన రాథోడ్ దేవ, జాదవ్ కిషన్, ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం నిగిని గ్రామానికి చెందిన రాథోడ్ అర్జున్‌లు గంజాయిని విక్రయించేందుకు పెగడపల్లికి వచ్చారనే సమాచారంతో, ఆర్టీసీ బస్టాండ్ వద్ద తనిఖీలు చేసినట్లు తెలిపారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురిని తనిఖీ చేయగా, వారి వద్ద 400 గ్రాముల గంజాయి దొరికిందని, అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రామకృష్ణ వివరించారు. గంజాయి విక్రయిస్తున్న నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పెగడపల్లి ఎస్ఐ రామకృష్ణ, ఏఎస్ఐ సత్తయ్య, సిబ్బందిని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్, జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, మల్యాల సీఐ నీలం రవి అభినందించారు.

అనారోగ్యంతో వృద్ధుడి ఆత్మహత్య

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 10 : కోరుట్ల మున్సిపాలిటీలో విలీనమైన ఏకీన్‌పూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ మిట్టపెల్లి లింగారెడ్డి(70) బుధవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన లింగారెడ్డి షుగర్ వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెందిన గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలోని షెడ్డులో ఉరి వేసుకున్నాడు. లింగారెడ్డి భార్య నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

'పొన్నం నోరు అదుపులో పెట్టుకో'

కొడిమ్యాల, ఏప్రిల్ 10 : రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని బీజేపీ మండలాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొండగట్టులో బండి సంజయ్‌పై పొన్నం ప్రభాకర్ పచ్చి అబద్ధాలు మాట్లాడినట్లు చెప్పారు. పొన్నం ప్రభాకర్ ముందు ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు. కరీంనగర్‌లో బండి సంజయ్‌కు భయపడి హుస్నాబాద్‌కు పారిపోయిన పొన్నం ప్రభాకర్ ఇలా మాట్లాడటం సరి కాదన్నారు. ఇక్కడ బుచ్చిరాములు, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, సాయిబాబా, నరేశ్, తిరుపతి ఉన్నారు.

హన్మంతరావు చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ వసంతసురేశ్, నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్యేలు విద్యాసాగర్‌రావు తదితరులు

ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు పరామర్శ

జగిత్యాలరూరల్, ఏప్రిల్ 10 : జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్‌ను ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఆయన తండ్రి సీనియర్ న్యాయవాది హన్మంతరావు గత నెల 29న మృతి చెందగా, బుధవారం జగిత్యాలలోని విరూపాక్ష గార్డెన్‌లో 13రోజు సందర్భంగా స్వర్గపాత్ర కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. వీరితోపాటు మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ భానుప్రసాద్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేశ్, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, రాజ్యసభసభ్యుడు కేఆర్ సురేశ్ రెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ మంత్రులు సుద్దాల దేవయ్య, రాజేశంగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు విద్యాసాగర్‌రావు, సుంకె రవిశంకర్, నాఫ్స్‌కాబ్ చైర్మన్ రవీందర్ రావు, మాజీ మేయర్ రవీందర్‌సింగ్, బీజేపీ నాయకుడు రవీందర్‌రెడ్డి, తదితరులు హాజరై నివాళులర్పించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ నివాసంలో హన్మంతరావు చిత్రపటానికి నివాళులర్పించారు.

హన్మంతరావు చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్‌రావు



నివాళులర్పిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ

ప్రేమ విఫలమై..మనసు వికలమై..

- యువకుడి బలవన్మరణం
- జగిత్యాల జిల్లా రామన్నపేటలో విషాదం

మణిదీప్ (ఫైల్)

మల్యాల, ఏప్రిల్ 10: ప్రేమ విఫలమై ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ప్రేమించిన యువతి తనకు దూరమైందనే మనో వేదనతో ఉరేసుకొని ఊపిరివదిలాడు. బుధవారం జరిగిన ఈ ఘటనతో జగిత్యాల జిల్లా మల్యాల మండలం రామన్నపేటలో విషాదం అలుముకున్నది. మల్యాల ఎస్ఐ-2 కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన వకూళాభరణం అరుణ శ్రీనివాస్ దంపతులకు ఇద్దరు కొడుకులు మౌర్య, మణిదీప్(30) ఉన్నారు. చిన్న కొడుకు మణిదీప్ ఎంబీఏ చదివి హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. వీరికి సమీప బంధువైన హైదరాబాద్‌కు చెందిన యువతితో పరిచయం ప్రేమగా మారింది. వీరిద్దరూ కొన్నేళ్లు అన్యోన్యంగా ఉన్నారు. ఇటీవల ఇద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తడంతో విడిపోయారు. ఈ క్రమంలో మణిదీప్ తీవ్ర మనోవేదనకు గురై రామన్నపేటలోని తన ఇంటిలో ఎవరూలేని సమయంలో సిలీంగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మణిదీప్ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ-2 కుమారస్వామి తెలిపారు.

మాదిగలను అణగదొక్కేందుకు కాంగ్రెస్ కుట్ర

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్

నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ధర్మపురి, ఏప్రిల్ 10 : మాదిగలను అణగదొక్కేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నుతున్నదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలు ఉండగా, అందులో ఎస్సీ రిజర్వ్‌డ్ మూడు స్థానాల్లో ఒక్క సీటు కూడా మాదిగలకు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. ధర్మపురి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు చెందోళి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మాలల పార్టీగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తన కులస్తులకే ఎంపీ సీట్లు కేటాయిస్తున్నారన్నారు. పార్టీ అగ్రనాయకుల వైఖరిని ఖండిస్తున్నామని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి తీరుతామన్నారు. ఇక్కడ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సతీశ్, నాయకులు పారిపెల్లి లక్ష్మణ్, బరిగెల ప్రసాద్, దూడ లక్ష్మణ్, మామిడిపెల్లి గణేశ్, రాయిల్ల రవికుమార్ ఉన్నారు.

'దేశభక్తి ధ్యేయంగా బతకాలి'

జగిత్యాల, ఏప్రిల్ 10 : దేశభక్తి ధ్యేయంగా బతకాలని బీజేపీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళధర్ రావు అన్నారు. వీకేబీ గార్డెన్స్‌లో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు.అమరులైన రామన్న, గోపన్న, ముదిగంటి జితేందర్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ ముదిగంటి రవీందర్ రెడ్డి, శ్రీరాములు, తదితరులు ఉన్నారు.

చలి వేంద్రం ప్రారంభం

కోరుట్ల, ఏప్రిల్ 10: పట్టణంలోని సంస్కృతి సేవా సమితి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం గడి గురుజు మార్కెట్ ప్రధాన కూడలిలో చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఇక్కడ సొసైటీ అధ్యక్షుడు విశ్వసాయి, మణిరాజ్, శివ, కృష్ణచంద్ర, హర్షిత్, నాగసాయి, రేవంత్ సొసైటీ సభ్యులున్నారు.

యువకుడి రక్తదానం

కోరుట్ల, ఏప్రిల్ 10: పట్టణంలో ఒక నర్సింగ్ హోంలో చికిత్స పొందుతున్న బషీర్ అనే యువకుడికి అత్యవసరంగా రక్తం అవసరమైంది. తన మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న ఆర్ఎంపీ శరత్ రక్తదానం చేసి ఆదుకున్నాడు. ఇతడు ఇప్పటివరకు 16సార్లు రక్తదానం చేశాడు.

భరణి నక్షత్ర పూజలు

ధర్మపురి, ఏప్రిల్ 10 : ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి అనుబంధ ఆలయమైన యమధర్మరాజు ఆలయంలో బుధవారం భరణి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ ఈవో శ్రీనివాస్ ఉన్నారు.

బీమా కార్డులు అందజేత

మారుతీనగర్,ఏప్రిల్ 10 : మెట్‌పల్లి పట్టణంలోని కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులకు ప్రమాద బీమా కార్డులను సంఘ అధ్యక్షుడు శ్రీధర్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒక ఫంక్షన్ హాల్‌లో క్లబ్‌లోని 60 మంది ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్‌కు రూ.పది లక్షల బీమాను చేయించి కార్డులను సంఘ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెమరా క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

నూతన నియామకం

మెట్‌పల్లి, ఏప్రిల్ 10: మెట్‌పల్లి పట్టణ ప్లంబర్ కార్మికుల యూనియన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆగ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా సోమిడి మహేందర్ ఎన్నిక కాగా సంఘం సభ్యులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలారి శ్రీనివాస్, బడే పవన్, ప్రభుదాస్, హరీశ్, ఆయుబ్, రాజు, ఎల్లయ్య, ఇలియాజ్, రిజ్వాన్, అఫ్సర్, గంగారాం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జగ్గసాగర్‌లో కుష్ఠు వ్యాధి నిర్ధారణ శిబిరం

మెట్‌పల్లి రూరల్: పరీక్షలు చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 10: మెట్‌పల్లి మండలం జగ్గసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం కుష్ఠు వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఇటీవల మండల వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో 34 మంది అనుమానితులను గుర్తించారు. వీరిలో ముగ్గురిని పరీక్షల నిమిత్తం జిల్లా కేంద్రానికి రిఫర్ చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేచపల్లి గౌడ సంఘం నూతన కార్యవర్గం

నూతనంగా ఎన్నికైన గౌడ సంఘ సభ్యులను అభినందిస్తున్న సంఘ సభ్యులు

సారంగాపూర్, ఏప్రిల్ 10 : రేచపల్లి గ్రామంలో బుధవారం గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని ఎల్లమ్మ ఆలయ ఆవరణలో గౌడ సంఘ సభ్యులు సమావేశమై ఎన్నుకున్నారు. గౌడ సంఘం గ్రామాధ్యక్షుడిగా పోతుగంటి లచ్చన్న, ఉపాధ్యక్షుడిగా బుర్ర చంద్రయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇక్కడ గౌడ సంఘం మండలాధ్యక్షుడు మోత్కూరి ప్రసాద్ గౌడ్, శంకరయ్య, రాజేశం, సత్యం, మల్లేశం, మధు, వెంకటాద్రి, చంద్రయ్య, నరేశ్, మహేశ్, నారాయణ, రమేశ్ సంఘ సభ్యులు ఉన్నారు.

కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

మల్యాల, ఏప్రిల్ 10 : పలు శాఖల పనితీరును సమీక్షించేందుకు బుధవారం మల్యాల మండల సర్వసభ్య సమావేశం ఏర్పాట్లు చేయగా, ఎంపీటీసీలు ఎవరూ హాజరు కాకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో స్వాతి తెలిపారు. ఇప్పటికే ఎంపీపీ మిట్టపల్లి విమలపై అవిశ్వాసం నెగ్గగా, వైస్ ఎంపీపీ పోతాని రవి అధ్యక్షతన సమావేశం నిర్వహించేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అయినప్పటికీ వైస్ ఎంపీపీతో పాటూ సభ్యులు ఎవరూ హాజరు కాలేదు.

లే అవుట్ లేని ప్లాట్లను కొనవద్దు

కొడిమ్యాల, ఏప్రిల్ 10 : ఎలాంటి అనుమతులు లేని లే అవుట్లలో ఎవరైనా ప్లాట్లను కొనుగోలు అమ్మకం చేయవద్దని పంచాయతీ కార్యదర్శి శేఖర్ సూచించారు. మండలంలోని నాచుపల్లి గ్రామంలో సర్వే నంబర్లు 205, 211, 216, 218లో కొంత మంది లే అవుట్లు చేస్తున్నారనే సమాచారంతో అక్కడికి వెళ్లి ఖనిలను తొలగించారు. వాల్ రైటింగ్ చేయించారు. ఎవరైనా అనుమతి లేకుండా ప్లాట్ల క్రయవిక్రయాలు జరిపితే చర్యలు తప్పవన్నారు. ఇక్కడ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

సంజయ్‌తో ఒరిగిందేమీలేదు..

- కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి ఏం చేశావో చెప్పు
- దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలి
- రాముడు అక్షింతలు కాదు.. ఆలయాలకు ఏం చేసావో చెప్పు
- కొండగట్టులో మంత్రి పొన్నం ప్రభాకర్

కొండగట్టు అంజన్న ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న మంత్రి పొన్నం, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ

మల్యాల, ఏప్రిల్ 10: 'బండి సంజయ్‌తో ఒరిగిందేమీ లేదు. ఎంపీగా పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏం చేశాడో చెప్పాలి. లేదంటే శ్వేతపత్రమైనా విడుదల చేయాలి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. బుధవారం కొండగట్టు అంజన్న ఆలయంలో విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హరిత హోటల్‌లో ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడారు. బండి నోరు తెరిస్తే చాలు రాముడు, రాముడు అంటారని, అతని పార్లమెంట్ పరిధిలోని వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న ఆలయాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులు తెచ్చాడో చెప్పాలని ప్రశ్నించారు. మేం హిందువులం కాదా..? ఈ నెల 17న శ్రీరామనవమి నిర్వహించట్లేదా? అని బండిని ఉద్దేశించి ప్రశ్నించారు. ఏం చేశావని నిలదీస్తే.. కేంద్రం ప్రభుత్వం నుంచి ఉపాధి హామీ నిధులు, మరుగుదొడ్ల నిధులు తెచ్చామని మాట్లాడుతున్నాడని.. అందుకా..? ఆయన్ను ఎంపీగా గెలిపించింది ఆలోచించాలని ప్రజలకు సూచించారు. ఎంపీ ల్యాడ్స్ నిధులను కూడా సరిగా వినియోగించడం చేతకాని వ్యక్తి సంజయ్ అని, ఆయన అసమర్థతో ఎన్నో నిధులు ల్యాప్స్ అయ్యాయని మండిపడ్డారు. అంతకుముందు మండలంలోని లంబాడిపెల్లి గ్రామానికి చెందిన గంగవ్వ ఇంటికి వెళ్లారు. మైవిలేజ్ షో యూట్యూబ్ ఛానల్ బృంద సభ్యులను సన్మానించారు.

అల్ఫోర్స్‌లో గ్రాడ్యుయేషన్ డే

గ్రాడ్యుయేషన్ డే వేడుకలో పాల్గొన్న నరేందర్ రెడ్డి

జగిత్యాల, ఏప్రిల్ 10 : కృష్ణానగర్‌లోని అల్ఫోర్స్ టెక్నో స్కూల్లో బుధవారం గ్రాడ్యుయేషన్‌డే వేడుకను నిర్వహించారు. ఈసందర్భంగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నారులకు గ్రహణ శక్తి ఎక్కువగా ఉంటుందని, దానికి పెంపొందించాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు ప్రదానం చేసి సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల గీతాలు, నృత్యాలు అలరించాయి. ఇక్కడ పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

హనుమాన్ చిన్న జయంతికి ఏర్పాట్లు

అంజన్న ఆలయంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

మల్యాల, ఏప్రిల్ 10 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో ఏప్రిల్ 23న జరిగే హనుమాన్ చిన్న జయంత్యుత్సవాలకు వచ్చే భక్తులకు భద్రతా పరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. ఈ సందర్భంగా కొండగట్టులోని పోలీస్ ఔట్‌పోస్ట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతోపాటు సీసీ కెమెరాల పనితీరు, అవసరం ఉన్నచోట అదనపు కెమెరాలను ఏర్పాటు చేసేందుకు పలు ప్రతిపాదనలను శాఖాపరంగా ఆలయ అధికారులకు అందజేస్తామన్నారు. క్యూల ఏర్పాటుకు సంబంధించి ఆలయ ఈవో చంద్రశేఖర్, ఏఈఈ లక్ష్మణ్‌రావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ రఘుచందర్, సీఐ నీలం రవి, ఎస్ఐలు అబ్దుల్ రహీం, కుమారస్వామి, ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్, ఆలయ ఏఈవో వైరాగ్యం అంజయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఉపాధ్యాయుల చంద్రశేఖర్, సుధాకర్‌రెడ్డి తదితరులున్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్ట్

మల్లాపూర్ పోలీస్‌స్టేషన్‌లో వివరాలను తెలియజేస్తున్న డీఎస్పీ ఉమామహేశ్వరరావు

మారుతీనగర్ (మల్లాపూర్), ఏప్రిల్ 10 : మల్లాపూర్ మండల కేంద్రంలో ఈనెల 5న దుర్గమ్మ కాలనీలో అంబదాస్ అనే వ్యక్తిని గొంతు కోసి దారుణంగా హత్య చేసిన ఘటనలో కండెల రవితేజను అరెస్టు చేసి రియాండ్‌కు తరలించినట్టు మెట్‌పల్లి డీఎస్పీ ఉమా మహేశ్వరరావు బుధవారం తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అంబదాస్ 15 సంవత్సరాల క్రితం మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్ గ్రామానికి చెందిన భోజమ్మను రెండో వివాహం చేసుకొని దుర్గమ్మ కాలనీలో నివసిస్తున్నాడు. భోజమ్మకు రెండో వివాహానికి ముందే ఒక కుమారుడున్నాడు. ఈ క్రమంలో రవితేజ తల్లి అయిన భోజమ్మ అంబదాస్ ఇద్దరు కలిసి ఉండడం ఇష్టం లేకపోవడంతోపాటు, తన తల్లి సంపాదించే డబ్బులు వాడుకుంటున్నాడనే కారణంతో కోపం పెంచుకున్నాడు. అలాగే రవితేజ తన జల్సాకు అంబదాస్ అడ్డువస్తున్నాడని కక్ష పెంచుకొని కత్తితో నరికి చంపివేసినట్లు పేర్కొన్నారు. ఇక్కడ మెట్‌పల్లి సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐ కిరణ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

పొలంలోకి దూసుకెళ్లిన కారు

- తండ్రీకొడుకులకు గాయాలు

గాయాలప